మూడో కన్ను

- పోలింగ్ కేంద్రాల్లో సీసీ కెమెరాల ఏర్పాటు
- ఆదిలాబాద్ పార్లమెంట్ పరిధిలో 1,837..
- కంట్రోల్ రూం ద్వారా పర్యవేక్షణ

ఆదిలాబాద్, మే 6(నమస్తే తెలంగాణ) : పార్లమెంట్ ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించడానికి అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. మే 13న పోలింగ్ జరుగనుండగా అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ప్రజలు ఓటు హక్కును స్వేచ్ఛాయుత వాతావరణంలో వినియోగించుకునేలా చర్యలు తీసుకుంటున్నారు. పోలింగ్ ప్రక్రియ సజావుగా జరిగేలా పోలింగ్ కేంద్రాల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేయనుంది. 1,837 కేంద్రాల్లో పోలింగ్ సజావుగా జరిగేలా బయట, లోపల రెండేసీ కెమెరాలను ఏర్పాటు చేయనున్నారు. వీటితోపాటు 677 పోలింగ్ స్టేషన్లలో బయట సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తారు. ఒక్కో ప్రాంతంలో రెండు నుంచి ఐదు కేంద్రాలు ఉన్న చోట కెమెరాల సంఖ్యను తగ్గిస్తారు. పోలింగ్ కేంద్రాల్లో కెమెరాల ఏర్పాటు, ప్రత్యక్ష ప్రసారం జరిగేలా చూస్తున్నారు.

పోలింగ్ పర్యవేక్షణ

ఆదిలాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో 2,200 కేంద్రాల్లో ప్రజలు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. కేంద్రాల్లో ఏర్పాటు చేసిన కెమెరాల ద్వారా చూడడానికి కంట్రోల్ రూంలను ఏర్పాటు చేస్తారు. ఆదిలాబాద్, నిర్మల్, కుమ్రం భీం ఆసిఫాబాద్ కలెక్టర్ కార్యాలయాలతోపాటు ఆదిలాబాద్, బోథ్, ఉట్నూర్, నిర్మల్, భైంసా, ఆసిఫాబాద్, కాగజ్‌నగర్ సహాయ ఎన్నికల అధికారి కార్యాలయాల్లో కంట్రోల్ రూంలు ఉంటాయి. ఎన్నికల పరిశీలకులతోపాటు రిటర్నింగ్ అధికారి, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు కంట్రోల్‌రూంలో అందుబాటులో ఉంటూ పోలింగ్ తీరును పరిశీలిస్తారు. ఎలాంటి ఘటనలు జరిగినా వెంటనే అప్రమత్తమై చర్యలు తీసుకుంటారు. వీరు పోలింగ్ తీరును సీసీ కెమెరాల ద్వారా పరిశీలిస్తారు. పార్లమెంట్ పరిధిలోని అన్ని పోలింగ్ కేంద్రాల్లో సీసీ కెమెరాల ద్వారా పోలింగ్ పర్యవేక్షణ ఫలితంగా ఎన్నికలు సజావుగా జరిగే అవకాశాలున్నాయి.

కార్పొరేట్‌కు దీటుగా ఆపరేషన్లు

రిమ్స్ డైరెక్టర్ జైసింగ్ రాథోడ్

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న రిమ్స్ డైరెక్టర్ జైసింగ్ రాథోడ్

ఎదులాపురం, మే 6 : కార్పొరేట్ ఆసుపత్రులకు దీటుగా రిమ్స్ సూపర్ స్పెషలిటీ హాస్పిటల్‌లో ఉచితంగా శస్త్రచికిత్సలు చేస్తున్నామని రిమ్స్ డైరెక్టర్ జైసింగ్ రాథోడ్ పేర్కొన్నారు. ఇటీవల వివిధ విభాగాల్లో వైద్యులు నియామకమైన సందర్భంగా సోమవారం సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో సూపరింటెండెంట్ మహ్మద్ ఇద్రీస్ అక్బనీతో కలిసి విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జైసింగ్ రాథోడ్ మాట్లాడుతూ.. క్యాన్సర్, మోకాలి కీళ్ల మార్పిడి, కిడ్నిస్టోన్ వంటి వాటికి శస్త్రచికిత్సలను విజయవంతంగా పూర్తి చేస్తున్నామన్నారు. త్వరలోనే గుండె వ్యాధులకు కూడా ఆపరేషన్లు ప్రారంభిస్తామని వివరించారు. ప్రస్తుతం న్యూరో, ప్లాస్టిక్ సర్జరీతోపాటు మూత్రపిండాల నిపుణులు అందుబాటులో ఉన్నారని వెల్లడించారు. జిల్లావాసులు రిమ్స్, సూపర్ స్పెషాలిటీలో అందిస్తున్న వైద్యసేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో నోడల్ ఆఫీసర్ కల్యాణ్‌రెడ్డి, ఆర్ఎంవో చంపత్‌రావు, పీడియాట్రిక్ సర్జన్ దేవీదాస్, సర్జికల్ అంకాలజిస్ట్ జక్కుల శ్రీకాంత్, న్యూరాలజిస్ట్ విజయ్ మోహన్, వైద్యులు రాజేశ్ జాదవ్, మధులికలు తదితరులు ఉన్నారు.

పారదర్శకంగా ఎన్నికల ప్రక్రియ

ఈవీఎంలను భద్రపరుస్తున్న కలెక్టర్, అధికారులు

కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్

నిర్మల్ టౌన్, మే 6 : పార్లమెంట్ ఎన్నికలకు సంబంధించి ఈవీఎంల సప్లిమెంటరీ ర్యాండమైజేషన్ ప్రక్రియను పారదర్శకంగా చేపట్టామని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి ఎన్నికల నిర్వహణ, ఈవీఎంల ర్యాండమైజేషన్‌పై సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. మొదటి, రెండో ర్యాండమైజేషన్, ఈవీఎంల కమిషనింగ్ అనంతరం రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఈవీఎంల సప్లిమెంటరీ ర్యాండమైజేషన్ ప్రక్రియను పూర్తి చేస్తామన్నారు. ఎన్నికల నిర్వహణకు ఏర్పాట్లను పూర్తి చేశామని, ఎండలు అధికంగా ఉన్నందున ఓటర్లకు ఇబ్బంది కలుగకుండా పోలింగ్ కేంద్రాల్లో టెంట్లు, తాగునీరు, బెంచీలు ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. పోలింగ్ శాతం పెంచేలా స్వీప్ ఆధ్వర్యంలో పట్టణంలోని ఆర్‌డీవో కార్యాలయం నుంచి ఉదయం 6 గంటలకు నిర్వహించనున్న 5 రన్ కార్యక్రమంలో అన్ని వర్గాల ప్రజలు, యువత పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. అనంతరం కలెక్టరేట్ సమీపంలో గల ఈవీఎం స్ట్రాంగ్ రూమ్‌ను కలెక్టర్, రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో తెరిచారు. గోదాములో గల ఈవీఎంలను కలెక్టర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ కిశోర్ కుమార్, నిర్మల్, ముధోల్, ఉట్నూర్ ఆర్డీవోలు రత్నకల్యాణి, కోమల్‌రెడ్డి, జీవాకర్, రాజకీయ పార్టీల ప్రతినిధులు శ్రవణ్‌రెడ్డి, రవి, సిరికొండ రమేశ్, గండ్రత్ రమేశ్, మజార్, హైదర్, ఎన్నికల సూపరింటెండెంట్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఎన్నికలకు సహకరించాలి..

ఎన్నికలకు రాజకీయ పార్టీలు తమవంతు సహకారం అందించాలని కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్ అన్నారు. సోమవారం కలెక్టరేట్‌లో రాజకీయ పార్టీల నేతలతో సమావేశం నిర్వహించారు. ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని, ఎన్నికల నియమావళిని కచ్చితంగా పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

స్ట్రాంగ్ రూమ్‌ల పరిశీలన

ఎదులాపురం, మే 6 : ఆదిలాబాద్ పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ఆదిలాబాద్, బోథ్‌కు సంబంధించిన సింబల్ లోడింగ్ మెటీరియల్‌ను భద్రపరిచారు. జిల్లా రిటర్నింగ్ అధికారి రాజర్షి షా, సహాయ రిటర్నింగ్ అధికారి ఖుష్బూ గుప్తా సమక్షంలో టీటీడీసీలో పెట్టారు.

మాట్లాడుతున్న మాజీ మంత్రి జోగు రామన్న, చిత్రంలో అభ్యర్థి ఆత్రం సక్కు

సమష్టిగా ముందుకెళ్తాం..

పార్టీలో చేరుతున్న నాయకులు

- ఇంద్రకరణ్‌రెడ్డికి ఓట్లతో బుద్ధి చెప్పాలి..
- బీజేపీ, కాంగ్రెస్‌లు మతం, మ్యానిఫెస్టో పేరిట ఓట్లను దండుకుంటున్నాయి..
- నియోజకవర్గ సమావేశంలో మాజీ మంత్రి జోగు రామన్న

బేలలో బీఆర్ఎస్ పార్టీ ముఖ్యనేతలను ఉద్దేశించి మాట్లాడుతున్న మాజీ మంత్రి జోగు రామన్న

నిర్మల్ అర్బన్, మే 6 : ఆదిలాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని నాయకులు, కార్యకర్తలు సమష్టిగా ముందుకెళ్తూ గులాబీ జెండాను ఎగురవేయాలని మాజీ మంత్రి జోగు రామన్న పిలుపును ఇచ్చారు. సోమవారం నిర్మల్ పట్టణంలోని దివ్య గార్డెన్‌లో నిర్వహించిన నియోజకవర్గ బూత్ లెవల్ కార్యకర్తల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఇతర పార్టీల నుంచి వలస వచ్చిన చెత్త అంతా తొలిగిపోయిందని, ఇప్పుడున్న కార్యకర్తలే బలమని పేర్కొన్నారు. ఇక్కడున్న మాజీ మంత్రి అసెంబ్లీ ఎన్నికల్లో 50 వేల మెజార్టీతో ఘోరంగా ఓడిపోయాడని, ఆ వెంటనే బీఆర్ఎస్‌ను వీడి పార్టీ మారడం సిగ్గుచేటని మండిపడ్డారు. ఇతర పార్టీల నుంచి వచ్చిన వారే పార్టీలు మారుతున్నారని గుర్తు చేశారు. మతం, మ్యానిఫెస్టోను అడ్డు పెట్టుకుని ఓట్లు అడుగుతున్నారని, అలాంటి వారిని అప్రమత్తం చేయాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. బీజేపీకి ఎన్నికలు వచ్చినప్పుడు మాత్రమే మతం గుర్తు కు వస్తుందన్నారు. గుడులు, గోపురాలతో ఓట్లను అడుక్కుంటుంది తప్ప అభివృద్ధి చేసిందేమి లేదని అన్నారు. మోసపూరిత వాగ్దానాలతో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని, ఆరు గ్యారెంటీలు బంగాళాఖాతంలో కలిశాయని పేర్కొన్నారు. బీఆర్ఎస్ పార్టీ ఆదిలాబాద్ పార్లమెంట్ అభ్యర్థి ఆత్రం సక్కు మాట్లాడుతూ.. పోలింగ్‌కు వారం రోజుల సమయం మాత్రమే ఉందని, బూత్ లెవల్ కార్యకర్తలు ప్రచారాన్ని విస్తృతం చేయాలని కోరారు. కాంగ్రెస్ పార్టీపై ప్రజల్లో వ్యతిరేకత ప్రారంభమైందని అన్నారు. బూత్ లెవల్‌లో ఉన్న ఓటర్లను పోలింగ్ కేంద్రం వద్దకు తీసుకెళ్లి ఓటు వేయించే బాధ్యత మన కార్యకర్తలదే అని అన్నారు.

భారీగా హాజరైన జనం

నిర్మల్ పట్టణంలోని దివ్య గార్డెన్‌లో నిర్వహించిన నియోజకవర్గ సమావేశానికి నిర్మల్ రూరల్, సోన్, లక్ష్మణచాంద, మామడ, నర్సాపూర్(జి), దిలావర్‌పూర్, సారంగాపూర్ మండలాలతోపాటు నిర్మల్ పట్టణంలోని 42 వార్డులకు చెందిన బూత్ లెవల్ ముఖ్య కార్యకర్తలు భారీ సంఖ్యలో తరలివచ్చారు. బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు చెందిన వారు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వీరికి మాజీ మంత్రి జోగు రామన్న పార్టీ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సమన్వయకర్త రాంకిషన్ రెడ్డి, పార్టీ పట్టణాధ్యక్షుడు రా ము, జడ్పీ కో-ఆప్షన్ సభ్యులు సుభాష్ రావు, పార్లమెంట్ ఎన్నికల ఇన్‌చార్జి యూనిస్ ఎక్బాని, నజీర్ గండ్రత్ రమేశ్, అనిల్, టీఎల్ ఎన్ చారి పాల్గొన్నారు.

గెలుపే లక్ష్యంగా పని చేయాలి..

జైనథ్(బేల), మే 6 : పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఆత్రం సక్కు గెలుపే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు పని చేయాలని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు, మాజీ మంత్రి జోగు రామన్న అన్నారు. సోమవారం బేల మండల కేంద్రంలో క్రియాశీల, ముఖ్య నేతలు, ఎంపీ అభ్యర్థి ఆత్రం సక్కుతో కలిసి ప్రత్యేక సమావేశం నిర్వహించారు. పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేస్తూ జోష్ నింపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీఆర్ఎస్ హయాంలో చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి పథకాలను ఇంటింటికీ వివరించాలన్నారు. గ్రామాల్లో పోలింగ్ బూత్‌లవారీగా కార్యకర్తలు బాధ్యత తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ మనోహర్, మండలాధ్యక్షుడు ప్రమోద్ రెడ్డి, నాయకులు గంభీర్ ఠాక్రే, సతీశ్ పవార్, మస్కు తేజ్‌రావ్, దేవన్న, గొడం సునీల్ పాల్గొన్నారు.

సమావేశానికి హాజరైన ముఖ్య నాయకులు, కార్యకర్తలు

విద్యార్థులు కష్టపడి చదవాలి..

ఆదిలాబాద్ కలెక్టర్ రాజర్షి షా

పదో తరగతిలో 10/10 జీపీఏ సాధించిన విద్యార్థులను సన్మానిస్తున్న కలెక్టర్ రాజర్షి షా

ఎదులాపురం, మే 6 : విద్యార్థులు కష్టపడి చదవి ఉన్నత స్థాయిలో నిలవాలని, జిల్లాకు మంచి పేరు తీసుకువాలని కలెక్టర్ రాజర్షి షా అన్నారు. పదో తరగతి ఫలితాల్లో 10/10 జీపీఏ సాధించిన ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులను సోమవారం జడ్పీ సమావేశ మందిరంలో కలెక్టర్ రాజర్షి షా అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు తల్లిదండ్రుల కలలను నెరవేర్చాలని ఆకాంక్షించారు. బాసర ట్రిపుల్ ఐటీ వంటి మంచి కళాశాలల్లో సీటు సాధించి ఉన్నత చదువుల్లో రాణించాలన్నారు. 10/10 జీపీఏ సాధించిన 46 మంది విద్యార్థులకు కలెక్టర్ శాలువ, డిక్షనరీ, సర్టిఫికేట్లతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో డీఈవో ప్రణీత ఉన్నారు.

చెరుకు రసం తీస్తూ..

చెరుకు రసం తీస్తున్న ఎంపీపీ జైవంత్‌రావు

పార్లమెంటు ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం ఉట్నూర్‌లో ఎంపీపీ జైవంత్‌రావు చెరుకు రసం తీస్తూ కారు గుర్తుకు ఓటు వేయాలని విన్నవించారు. బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఆత్రం సక్కును గెలిపించాలని అన్నారు. ఆయన వెంట నాయకులు రషీద్, సింగారే భరత్, కాటం రమేశ్, బాజీరావు, కేంద్రే రమేశ్, సాయికుమార్ ఉన్నారు.

-ఉట్నూర్ రూరల్, మే 6

సక్కును గెలిపించాలి..

దస్తురాబాద్ : దేవునిగూడెంలో ప్రచారం చేస్తున్న భూక్యా జాన్సన్ నాయక్, నాయకులు

పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్, బీజేపీ పార్టీలకు ఓటుతో బుద్ధి చెప్పాలని, బీఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి సక్కును భారీ మెజార్టీతో గెలిపించాలని ఖానాపూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి భూక్యా జాన్సన్ నాయక్ అన్నారు. దేవునిగూడెంలో సోమవారం మండల ఇన్‌చార్జి జానుబాయితో కలిసి ప్రచారం నిర్వహించారు. అనంతరం ఉపాధి కూలీలకు మజ్జిగ ప్యాకెట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ భూక్యా రాజునాయక్, మండల అధ్యక్షుడు ముడికే ఐలయ్య యాదవ్, ప్రధాన కార్యదర్శి అర్గుల రాజనర్సయ్య, నాయకులు ఒడిసే మాణిక్ రావు, బొమ్మెన గోపి, ఎండపెల్లి గంగన్న, దాసరి సుధాకర్, దుర్గం రాజలింగం, చిరంజీవి, మర్రిపెల్లి విజయ్, రామకృష్ణ, అల్తాటి రాజేందర్, చెవులమద్ది నర్సయ్య పాల్గొన్నారు. - దస్తురాబాద్, మే 6

క్యారం ఆడి.. ఓట్లడిగి..

క్యారమ్ ఆడుతున్న నాయకులు

ఉట్నూర్ మండల కేంద్రంలోని స్థానిక యువతతో జడ్పీ చైర్మన్ రాథోడ్ జనార్దన్, జడ్పీటీసీ చారులత, ఇంద్రవెల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ జాదవ్ శ్రీరాంలు సోమవారం క్యారం ఆడారు. పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా బీఆర్ఎస్ అభ్యర్థి ఆత్రం సక్కును గెలిపించాలని కోరారు. అభివృద్ధి చేసే కేసీఆర్ నిలిపిన అభ్యర్థిని గెలిపించాలని పేర్కొన్నారు.

-ఉట్నూర్, మే 6

కారుకే ఓటేయండి..

ఉపాధి కూలీలను కారుకు ఓటు వేయాలని అభ్యర్థిస్తున్న రమాదేవి

బీఆర్ఎస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని బీఆర్ఎస్ నాయకురాలు పడకంటి రమాదేవి అన్నారు. సోమవారం కోలూర్‌లోని వ్యవసాయ క్షేత్రంలో ఉపాధి కూలీల వద్దకు వెళ్లి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా రమాదేవి మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్లమెంట్ అభ్యర్థి ఆత్రం సక్కుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు విష్ణువర్ధన్‌రెడ్డి, గజానంద్ పటేల్, శివదాస్ పటేల్, విఠల్, సంజీవ్‌రెడ్డి, రాందాస్ పటేల్, గంగాధర్ పాల్గొన్నారు.

-తానూర్, మే 6

మోసపూరిత కాంగ్రెస్

ఉపాధి కూలీలను ఓట్లు అభ్యర్థిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

కాంగ్రెస్ పార్టీ మోసపూరిత హామీలు ఇచ్చి, అధికారంలోకి వచ్చిందని బీఆర్ఎస్ పార్టీ ముథోల్ నియోజకవర్గ ఇన్‌చార్జి శ్యాంసుందర్ అన్నారు. సోమవారం తరోడా, ముద్గల్, న్యూ ముద్గల్, సరస్వతి నగర్, రాంటెక్, మచ్కల్ గ్రామాల్లో ఉపాధి కూలీల వద్దకు వెళ్లి ప్రచారం చేయడంతోపాటు తెలంగాణ ప్రభుత్వం అమలు చేసిన పథకాలపై వారికి అవగాహన కల్పించారు. ఆయన వెంట తరోడా ఎంపీటీసీ గంగాధర్, నాయకులు విఠల్ కాంబ్లే, రవి, గంగాధర్, బాబు, చిన్నన్నతోపాటు కార్యకర్తలు ఉన్నారు.

- ముథోల్, మే 6

జై తెలంగాణ.. బీఆర్ఎస్‌కే మన ఓటు..

దర్భ తండాలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

మండలంలోని బొందిడి, రేంగన్‌వాడి, దర్భ, దర్భతండా గ్రామాల్లో సోమవారం బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. జై తెలంగాణ నినాదాలు చేస్తూ.. కారు గుర్తుకు ఓటు వేసి ఆత్రం సక్కును గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ అల్లూరి శివారెడ్డి, ఎంపీపీ రాథోడ్ సజన్, వైస్ ఎంపీపీ మహేందర్‌రెడ్డి, వీడీసీ చైర్మన్ రవీందర్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ సయ్యద్ జహీర్, ఎంపీటీసీ అంబేకర్ పండరి, నాయకులు సుజిల్‌కుమార్, సురేందర్, శేఖర్, మధన్‌సింగ్, గులాబ్‌సింగ్, మద్దెల నారాయణ, కరణ్‌సింగ్ పాల్గొన్నారు.

- నేరడిగొండ, మే 6

అవ్వ.. కారు గుర్తుకే ఓటెయ్యండి..

ఉపాధి హామీ కూలీలను ఓటు అభ్యర్థిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

బోథ్ మండలంలోని జీడిపల్లి గ్రామ సమీపంలో సోమవారం ఉపాధి పనులు చేస్తున్న కూలీలను బీఆర్ఎస్ నాయకులు ఓట్లు అభ్యర్థించారు. కారు గుర్తుకే ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సురేందర్ యాదవ్, ఆత్మ చైర్మన్ మల్లెపూల సుభాష్, గ్రంథాలయ డైరెక్టర్ రమణ గౌడ్, బీఆర్ఎస్ పార్టీ యూత్ ప్రెసిడెంట్ ప్రవీణ్, మండల ఉపాధ్యక్షుడు సత్యనారాయణ, బీసీ అధ్యక్షుడు రమణ, మైనార్టీ అధ్యక్షుడు రఫీ, నాయకులు వహీద్, అరుణ్, రాకేశ్, సుభాశ్ పాల్గొన్నారు.

- బోథ్, మే 6